ప్రజాశక్తి
బుధవారం 6 ఆగస్టు 2025
శ్రీకాకుళం

రేపు చేనేత ఎగ్జిబిషన్

ప్రజాశక్తి - శ్రీకాకుళం

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఈనెల ఏడో తేదీన నగరంలోని బాపూజీ కళామందిర్‌లో ఒక రోజు చేనేత ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకాలు నిర్వహించనున్నట్లు జిల్లా చేనేత వస్త్రాలయ అధికారి టి.జనార్ధనరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజున హ్యాండ్లూమ్ వాక్, చేనేత కార్మికులతో ముఖాముఖి, ప్రఖ్యాత చేనేత కార్మికులకు సన్మానాలు నిర్వస్తామని పేర్కొన్నారు. చేనేత ఉత్పత్తులను కొనుగోలు చేయడం ద్వారా చేనేత కార్మికులను ప్రోత్సహించాలని కోరారు.

స్మార్ట్ మీటర్లతో ప్రజలపై భారం

- నాడు బద్దలు కొట్టాలన్నారు... నేడు బిగిస్తున్నారు
- విద్యుత్ స్మార్ట్ మీటర్లు, ట్రూ అప్ ఛార్జీలు రద్దు చేయాలి
- వామపక్ష, ప్రజాసంఘాల నాయకుల డిమాండ్
- విద్యుత్ సబ్ స్టేషన్ల వద్ద ధర్నాలు

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

విద్యుత్ స్మార్ట్ మీటర్లతో ప్రజలపై ప్రభుత్వం అదనపు భారం మోపుతోందని వామపక్ష, ప్రజాసంఘాల నాయకులు విమర్శించారు. విద్యుత్ స్మార్ట్ మీటర్లు, ట్రూ అప్ ఛార్జీలు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యాన జిల్లాలోని పలు విద్యుత్ సబ్‌స్టేషన్ కార్యాలయాల వద్ద మంగళవారం ధర్నాలు చేపట్టారు. ఇందులో భాగంగా శ్రీకాకుళం నగరంలోని ఇపిడిసిఎల్ ఎస్ఇ కార్యాలయం వద్ద చేపట్టిన ధర్నానుద్దేశించి సిపిఎం, సిపిఐ, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శులు డి.గోవిందరావు, చాపర వెంకటరమణ, తాండ్ర ప్రకాష్ మాట్లాడారు. ఎన్నికలకు ముందు స్మార్ట్ మీటర్లు బద్దలు కొట్టండని యువగళం పాదయాత్రలో లోకేష్ పిలుపునిచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత అదానీ స్మార్ట్ మీటర్లు బిగించడం ప్రజలను మోసం చేయడమేనన్నారు. స్మార్ట్ మీటర్ల ద్వారా ప్రజలను తీవ్రంగా దోపిడీ చేయడానికి పూనుకుంటున్నారని విమర్శించారు. టైమ్ ఆఫ్ ది డే విధానం పేరుతో పగలు ఒక రేటు, రాత్రి ఒక రేటు... సాయంత్రం 6 గంటల నుంచి పది గంటల వరకు మరో రేటు ఉంటుందని తెలిపారు. ఇప్పటికే పెరిగిన విద్యుత్ బిల్లులతో సామాన్య ప్రజలు గగ్గోలు పెడుతుంటే, మరో రూ.12,771 కోట్ల భారాన్ని ప్రజలపై మోపడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదన తయారు చేసిందని తెలిపారు. ఎన్నికలకు ముందు టిడిపి కూటమి కరెంటు ఛార్జీలు పెంచబోమని హామీనిచ్చి, అధికారంలోకి వచ్చాక ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. దశల వారీగా ప్రతి ఇంటికీ స్మార్ట్ మీటర్ బిగించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాలు ఇచ్చాయన్నారు. ఇది మీటర్ మార్పు మాత్రమే కాదని, విధానం మార్చే కుట్ర ఇందులో ఇమిడి ఉందని తెలిపారు. విద్యుత్ రంగాన్ని బడా కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టే ప్రైవేటీకరణకు ఇది ఒక మెట్టు అని, దీని పేరే ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్ అని అన్నారు.


శ్రీకాకుళం సిటీ : ఇపిడిసిఎల్ ఎస్ఇ కార్యాలయం వద్ద ధర్నా చేపడుతున్న ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు



ఎచ్చెర్ల : చిలకపాలెం సబ్‌స్టేషన్ వద్ద ధర్నా చేస్తున్న ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు

ప్రజల కళ్లు కప్పి 93 నెలల్లో వాయిదాల పద్ధతిలో కరెంటు బిల్లుతో పాటు వసూలు చేస్తారని చెప్పారు. రాష్ట్రంలోని రెండు కోట్ల మీటర్లకు సుమారు రూ.25 వేల కోట్ల భారం జనం నెత్తిన పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దక్షిణాదిలో కేరళ, బెంగాల్, తమిళనాడు, కర్ణాటక ప్రభుత్వాలు స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాయన్నారు. స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ధర్నాలో ప్రజాసంఘాల నాయకులు కొత్తకోట అప్పారావు, ఎం.గోవర్ధనరావు, ఆర్.ప్రకాష్, ఆదినారాయణమూర్తి, వెంకట్రావు పాణిగ్రహి, ఎ.లక్ష్మి, శ్రీదేవి పాణిగ్రహి తదితరులు పాల్గొన్నారు.

ఎచ్చెర్ల : విద్యుత్ బారాలకు వ్యతిరేకంగా ఎచ్చెర్ల విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు, జిల్లా కార్యదర్శి ఎన్.వి రమణ, ప్రజాసంఘాల నాయకులు డి.బంగార్రాజు, ఎన్.రమణ, టి.రామారావు తదితరులు పాల్గొన్నారు.

రణస్థలం : రణస్థలం విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద చేపట్టిన ధర్నాలో సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్.అమ్మన్నాయుడు, సిపిఎం నాయకులు వెలమల రమణ, ప్రజాసంఘాల నాయకులు డి.మహాలక్ష్మి నాయుడు, వి.లక్ష్మి, ఎం.రాము తదితరులు పాల్గొన్నారు.

టెక్కలి రూరల్ : టెక్కలి పట్టణంలోని సబ్ స్టేషన్ కార్యాలయం వద్ద చేపట్టిన ధర్నాలో ప్రజాసంఘాల నాయకులు నంబూరు షణ్ముఖరావు, హెచ్.ఈశ్వరరావు, ఉర్జాన లక్ష్మణరావు, బగాది వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

పలాస : పలాస విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ధర్నా చేపట్టారు. అనంతరం విద్యుత్ శాఖ ఇఇ జి.యజ్ఞేశ్వరరావుకు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎన్.గణపతి, తెప్పల అజయ్ కుమార్, వామపక్షాల నాయకులు చాపర సుందరలాల్, వంకల మాధవరావు, సిహెచ్.రవి తదితరులు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి : కోటబొమ్మాళి మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ వద్ద చేపట్టిన ధర్నాలో సిఐటియు నాయకులు హనుమంతు ఈశ్వరరావు, నాయకులు గుండు నీలన్న, బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మెళియాపుట్టి : మెళియాపుట్టి మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ధర్నా అనంతరం విద్యుత్ శాఖ ఎఇ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కె. సూరయ్య, పి.ప్రసాదరావు, డి.దామోదర్, ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు.

నరసన్నపేట : మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ వద్ద చేపట్టిన ధర్నాలో ప్రజాసంఘాల నాయకులు జి.సింహాచలం, ఆర్.సురేష్‌బాబు, కె.నర్సింహులు, టి.రాజారావు తదితరులు పాల్గొన్నారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద చేపట్టిన నిరసన కార్యక్రమంలో సిపిఐ నాయకులు కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు : వజ్రపుకొత్తూరులోని సబ్ స్టేషన్ వద్ద ధర్నా అనంతరం విద్యుత్ శాఖ ఎఇ గౌరునాయుడుకు అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు బి.ఆనందరావు, తమ్మినేని భాస్కరరావు, ఎన్.చంద్రయ్య, మోహనరావు, సుగుణవతి, బి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరు : మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ వద్ద ధర్నాలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాదరావు, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి నిమ్మక అప్పన్న, సిఐటియు నాయకులు పి.రమేష్. ప్రజాసంఘాల నాయకులు జయరాజు, రమేష్. చిన్నమ్మి, కుమారి తదితరులు పాల్గొన్నారు.

కంచిలి : కంచిలి విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద చేపట్టిన ధర్నాలో ప్రజాసంఘాల నాయకులు సంగారు లక్ష్మీనారాయణ, నారాయణస్వామి, రఘునాథ్, వి.తారకేశ్వరరావు, కె.గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.


నరసన్నపేట : సబ్‌స్టేషన్ వద్ద ధర్నా చేస్తున్న ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు



కంచిలి : సబ్‌స్టేషన్ వద్ద ధర్నా చేస్తున్న ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు



పలాస : సబ్‌స్టేషన్ వద్ద ధర్నా చేస్తున్న ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు


కొత్తూరు : సబ్‌స్టేషన్ వద్ద ధర్నా చేస్తున్న ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు

కలెక్టరేట్‌లో మహిళ ఆత్మహత్యాయత్నం

- కలెక్టర్ ఎదుట పురుగుల మందు తాగే ప్రయత్నం
- అడ్డుకుని ఆస్పత్రిలో చేర్పించిన సిబ్బంది

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ


చికిత్స పొందుతున్న ధనలక్ష్మి

ఆమదాలవలస మండలం మునగవలసకు చెందిన మునగవలస ధనలక్ష్మి కలెక్టరేట్‌లో మంగళవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. కలెక్టరేట్ పోర్టికో వద్ద కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ కారు నుంచి దిగుతున్న సమయంలో ఎదురుగా వెళ్లి తనతో తీసుకొచ్చిన పురుగుల మందును తాగే ప్రయత్నం చేసింది. దీన్ని గమనించిన సిబ్బంది అడ్డుకుని ఆమెను సహాయ కలెక్టర్ వాహనంలో పొన్నాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో అక్కడ్నుంచి రిమ్స్‌కు తరలించారు. వైద్య పరీక్షలు చేసిన వైద్యులు ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని తెలిపారు. మునగవలస చౌకధరల దుకాణం డీలరుగా తొలగించారన్న ఆవేదనతో ఆమె ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. డీలర్‌షిప్‌ను పునరుద్ధరించాలని ఏడాదిన్నర కాలంగా గ్రీవెన్స్‌కు వచ్చి ఉన్నతాధికారులకు విన్నవిస్తున్నట్లు తెలిసింది. ఆమదాలవలస రెవెన్యూ అధికారులు జారీ చేసిన ఫ్యామిలీ మెంబర్ ధ్రువీకరణ పత్రం వల్లే డీలర్‌షిప్ పోయిందని ఆరోపిస్తోంది. దీనిపై ఆమె న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. ఈ వ్యవహారం కోర్టులో నడుస్తుండగానే ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించడం స్థానికంగా చర్చనీయాంశమైంది.


సమావేశంలో మాట్లాడుతున్న ఎజిఎం సత్యనారాయణ

స్త్రీనిధి రుణ రికవరీలో జిల్లా ప్రథమస్థానం

ప్రజాశక్తి - పొందూరు

స్త్రీనిధి రుణాల రికవరీలో రాష్ట్రంలోనే శ్రీకాకుళం జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని స్త్రీనిధి ఎజిఎం వి.సత్యనారాయణ తెలిపారు. పొందూరులోని వెలుగు కార్యాలయంలో స్త్రీనిధి రుణాల రికవరీపై విఒఎలతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అన్ని మండలాలు స్త్రీనిధి రుణాల రికవరీలో ముందంజలో ఉండడంతో 99 శాతం రికవరీ జరిగిందన్నారు. పొందూరు మండలం మాత్రం అట్టడుగులో ఉందని తెలిపారు. జిల్లాలో 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ.278 కోట్ల స్త్రీనిధి రుణాలను అందజేయడమే లక్ష్యంగా నిర్ణయించామన్నారు. జిల్లాలో లక్ష్యాలకు మించి స్త్రీనిధి రుణాలను అందజేస్తున్నామని, ఇప్పటికే రూ.75 కోట్ల రుణాలను అందజేయగా, ఈ నెలలో మరో రూ.50 కోట్లు అందించేందుకు ప్రణాళికలను రూపొందించామని తెలిపారు.

జీవనోపాధుల కల్పన, వ్యాపార అభివృద్ధికి అందజేసే ఈ రుణాలను వినియోగించుకోవాలని కోరారు. కుల వృత్తులు, చిరు వ్యాపారులు, పాడి, వ్యవసాయం, వ్యవసాయ పనిముట్ల కోసం రుణం కోరిన 48 గంటల్లోనే మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఈ రుణాలకు సంబంధించి 11 శాతం వడ్డీని వసూలు చేయగా, ఇందులో రెండు శాతం వడ్డీని తిరిగి గ్రామ సమాఖ్య సంఘాలు, మండల సమాఖ్యకు తిరిగి అందజేయనున్నామన్నారు. గరిష్టంగా ఎస్‌హెచ్‌జి గ్రూప్‌నకు రూ.ఐదు లక్షలు, ఒక్కో సభ్యురాలికి రూ.లక్ష చొప్పున రుణం అందిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో స్త్రీనిధి మేనేజర్ కె.ఉదయ్‌కుమార్, సిసిలు, విఒఎలు తదితరులు పాల్గొన్నారు.

53 కేజీల గంజాయి స్వాధీనం

వేర్వేరు కేసుల్లో తొమ్మిది మంది నిందితుల అరెస్టు

ప్రజాశక్తి - పలాస, ఇచ్ఛాపురం, శ్రీకాకుళం రూరల్

వేర్వేరు కేసుల్లో 53 కేజీల గంజాయిని పోలీసులు మంగళవారం స్వాధీనం చేసుకున్నారు. శ్రీకాకుళం రూరల్‌లో 24 కేజీలు స్వాధీనం చేసుకుని ఆరుగురిని, పలాసలో 16.320 కేజీలు.. ఇద్దరిని, ఇచ్ఛాపురంలో 12.650 కేజీలు... ఒకరిని అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించి వివరాలను వెల్లడించారు. గంజాయి విక్రయంపై శ్రీకాకుళం రూరల్ ఎస్ఐకి వచ్చిన సమాచారం మేరకు సిబ్బందితో కలిసి కరజాడ ఇసుక ర్యాంపు మడపాం బ్రిడ్జి దగ్గరకు వెళ్లారు. నరసన్నపేట మండలం లింగాలపాడుకు చెందిన వై.పుండరీకాక్ష, శ్రీకాకుళం రూరల్ మండలం భైరివానిపేటకు చెందిన బగ్గు నవీన్, ఆమదాలవలస మండలం ఉషారాణిపేటకు చెందిన వై.కౌశిక్, శ్రీకాకుళం నగరం మహాలక్ష్మి నగర్‌కు చెందిన వి.చందు, మండల వీధికి చెందిన ఎస్.వేణుగోపాలరావు, జిల్లాపరిషత్ రోడ్డుకు చెందిన కె.రోహిత్ ఆటోలో కూర్చొన్నారు. పోలీసులను చూసి వారు పారిపోతుండగా పట్టుకున్నారు. వారిని సోదా చేసి 24 కేజీల గంజాయి, ఆటో, మోటారు సైకిల్, ఆరు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. జల్సాలకు అలవాటు పడిన నిందితులు ఒడిశాలో గంజాయిని కొనుగోలు చేసి, చిన్న చిన్న పొట్లాలుగా మార్చి నరసన్నపేట, ఆమదాలవలస, శ్రీకాకుళం పరిధిలో విక్రయిస్తున్నారు. వీరిపై ఇదివరకు కేసులు నమోదై ఉన్నాయని

పలాస రైల్వేస్టేషన్ నుంచి తమిళనాడుకు 16 కిలోల గంజాయి తరలించేందుకు ప్రయత్నిస్తున్న ఇద్దరిని అరెస్టు చేసినట్లు కాశీబుగ్గ డిఎస్‌పి వి.వెంకట అపారావు తెలిపారు. విలేకరుల సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు. తమిళనాడు రాష్ట్రం టెన్ కాశీకి చెందిన ముత్తు రామన్, మారీ ముత్తు ఒడిశా రాష్ట్రం రాయఘడ నుంచి 16.320 కేజీలను తమిళనాడుకు తరలించేందుకు పలాస రైల్వేస్టేషన్‌కు చేరుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు వారిని అరెస్టు చేసి గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గంజాయిని ఎవరైనా పండించినా, విక్రయించినా పదేళ్ల శిక్ష, వారి ఆస్తులు కూడా జప్తు చేయనున్నట్లు డిఎస్‌పి హెచ్చరించారు. సమావేశంలో కాశీబుగ్గ సిఐ పి.సూర్యనారాయణ, ఎస్ఐ ఆర్.నర్సింహమూర్తి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


పలాస : వివరాలను వెల్లడిస్తున్న కాశీబుగ్గ డిఎస్‌పి వెంకట అప్పారావు

ఒడిశా నుంచి మహారాష్ట్రకు గంజాయి తరలిస్తున్న మహారాష్ట్రకు చెందిన మణికుమార్ నారాయణ భాయ్ పవార్‌ను అరెస్టు చేసినట్లు ఇచ్ఛాపురం సిఐ మీసాల చిన్నంనాయడు తెలిపారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గంజాయిని తరలించేందుకు రూ.పది వేలు ఇస్తుండడంతో, ఒడిశా నుంచి 12.650 కేజీల గంజాయితో మణికుమార్ ఇచ్ఛాపురంలో బస్సు దిగాడు. రైల్వేస్టేషన్‌కు వెళ్తుండగా పోలీసులు తనిఖీ చేసి గంజాయిని స్వాధీనం చేసుకుని నిందితుడిని అరెస్టు చేశారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు బి.కాంతారావు

ప్రజాశక్తి - రణస్థలం, లావేరు

నాణ్యమైన పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు బి.కాంతారావు అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా రణస్థలం, లావేరు మండలాల్లో చౌకధరల దుకాణాలు, అంగన్వాడీ కేంద్రాన్ని, జిల్లా ఉన్నత పాఠశాలలను మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. రణస్థలం మండలం పతివాడపాలెం, పైడిపేట, జె.ఆర్ పురంలో చౌకధరల దుకాణాలను పరిశీలించారు. లావేరులో రేషన్ షాపులు, వసతిగృహాలను పరిశీలించారు. సరుకుల పంపిణీలో కొలతల తేడా ఉన్నదీ, లేనిదీ తనిఖీ చేశారు. సరుకుల నిల్వ, స్టాక్ పాయింట్ నిల్వలు, రిజిస్టర్ల నిర్వహణను పరిశీలించి వివరాలపై ఆరా తీశారు. రిజిస్టర్‌లోని సరుకుల వివరాలు, గోదాంలోని సరుకులు తూనిక ప్రకారం సరిపడా ఉన్నాయా లేదా అన్నది పరిశీలించారు. అనంతరం జె.ఆర్ పురం-1లోని అంగన్వాడీ కేంద్రం సందర్శించారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అందిస్తున్న పోషకాహారం, వంటకాల రుచి చూశారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సక్రమంగా అమలు చేయాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జె ఆర్ పురంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన వంటకాల రుచి చూశారు. స్వయంగా విద్యార్థులకు వడ్డించి, మెనూ ప్రకారం సక్రమంగా నాణ్యమైన భోజనం అందిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. ప్రతి విద్యార్థి లక్ష్యం పెట్టుకుని, దాని సాధనకు శ్రమించాలన్నారు. పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, హాస్టల్స్‌లో ఎటువంటి సమస్యలు ఉన్నా తన మొబైల్ నంబర్ 9966242414 ఫోన్ చేయాలన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ ఇన్‌ఛార్జి పీడీ పి.మణిమ్మ, ఆహార భద్రతాధికారి శ్రీరాములు, తహశీల్దార్ ఎస్.కిరణ్ కుమార్, పౌరసరఫరాల సూపరింటెండెంట్ బెండి గిరిబాబు, పౌర సరఫరాల డిటిలు పి.అనిల్ కుమార్, జాఫర్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న ఫుడ్ కమిషన్ సభ్యులు కాంతారావు

గిరిజనుల సంక్షేమమే ధ్యేయం

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

ఆదివాసీ ప్రాంతాల్లో పనిచేసే అధికారులకు ఆదికర్మ యోగి శిక్షణ ద్వారా పరిపాలనలో సమర్థత పెరుగుతుందని, గ్రామస్థాయిలో శాశ్వత మార్పులకు దోహదపడుతుందని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లాస్థాయి అధికారులకు ఆదికర్మ యోగి రెస్పాన్సివ్ గవర్నెన్స్ ప్రోగ్రాంపై మంగళవారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన ప్రజలకు ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా చేరాలంటే, అధికారులు వారి జీవన పరిస్థితులపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ శిక్షణ కార్యాచరణ సామర్థ్యాన్ని అందిస్తుందని, ప్రతి అధికారి ఆ అంశాన్ని సవాల్‌గా తీసుకోవాలన్నారు. సీతంపేట ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి యశ్వంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో యువత, మహిళలు, వాలంటీర్లను శిక్షణతో నైపుణ్యం కలిగించి, స్థానిక సేవలలో మార్పుకు మార్గం వేయాలన్నదే లక్ష్యమన్నారు. అధికారులు ఈ శిక్షణను పూర్తి అవగాహన చేసుకుని, క్షేత్రస్థాయిలో ప్రభావవంతంగా పనిచేయాలన్నారు. అనంతరం అధికారులకు డిజిటల్ లెర్నింగ్ ప్లాట్‌ఫాం, మాడ్యూల్స్, వాటి ఉపయోగంపై అవగాహన కల్పించారు. కార్యక్రమం చివర్లో అధికారులు 'ప్రజలకు సేవ చేయడంలో శ్రద్ధగా పనిచేస్తాం, పారదర్శకత పాటిస్తాం, ఆదివాసీ సమాజాన్ని ముందుకు నడిపిస్తాం' అనే ప్రతిజ్ఞ చేశారు.



మాట్లాడుతున్న సీతంపేట ఐటిడిఎ పిఒ యశ్వంత్ కుమార్

అర్హులందరికీ పథకాలు అందేలా చర్యలు

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు అర్హులందరికీ చేరేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పలు శాఖల అధికారులతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. పింఛన్లు, అన్న క్యాంటీన్లు, మున్సిపల్ సేవలు, మహిళలపై నేరాలు, డ్రగ్స్ అరికట్టే విషయంలో ప్రజల అభిప్రాయాలు తెలుసుకోవాలని సూచించారు. కీ పర్ఫార్మెన్స్ సూచికలు, పిజిఆర్ఎస్, కోర్టు కేసుల పురోగతి, శాఖల సమావేశాల వివరాలు తదితర అంశాలను సమీక్షించారు. ప్రభుత్వ విద్యాసంస్థలు, వసతిగృహాల్లో తాగునీటి నాణ్యతపై పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. సెప్టిక్‌ట్యాంక్ గొట్టాలకు తప్పకుండా నెట్ అమర్చాలన్నారు. ఆస్పత్రుల్లో అందుబాటులో ఉన్న సౌకర్యాలపై శాఖల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. చెత్త నుంచి సంపద సృష్టి ద్వారా తయారైన ఎరువులు గరిష్టంగా విక్రయించిన వారికి ప్రోత్సాహకంగా ప్రత్యేక గ్రాంట్లు అందజేస్తామని ప్రకటించారు. రణస్థలంలో పారిశుధ్యం మెరుగుపర్చాలని ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి పథకాల అమలులో పారదర్శకత, వేగం పాటించాలని స్పష్టం చేశారు. జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ మాట్లాడుతూ రేషన్ దుకాణాలపై సంబంధిత శాఖల సిబ్బంది తరచూ తనిఖీలు చేయాలన్నారు. రీ-సర్వే పనులు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సమావేశంలో సీతంపేట ఐటిడిఎ పిఒ యశ్వంత్, అసిస్టెంట్ కలెక్టర్ దొనక పృథ్వీరాజ్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు, ప్రత్యేక ఉప కలెక్టర్లు బి.పద్మావతి, జయదేవి, పలు శాఖల అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడిఒలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



వినతిపత్రం అందజేస్తున్న రామారావు

కేంద్రమంత్రి దృష్టికి మండల సమస్యలు

ప్రజాశక్తి- కంచిలి

నియోజకవర్గంలోని కంచిలి మండలానికి సంబంధించి పలు అభివృద్ధి పనులు, దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును కలిసి వినతిపత్రం అందజేసినట్లు టిడిపి మండల అధ్యక్షులు మాదిన రామారావు తెలిపారు. ఈ మేరకు మంగళవారం న్యూఢిల్లీలో మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆయనను కలిసి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. మండలంలోని 31 పంచాయతీల్లో అభివృద్ధి పనుల నిమిత్తం అదనపు గ్రాంట్లు మంజూరు చేయాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక భవనాలు మండపాలు నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరామన్నారు. కంచిలి రైల్వేస్టేషన్‌లో పూరి-అహ్మదాబాద్, విశాఖపట్నం- అమృతసర్ రైళ్ల నిలుపుదలకు కృషి చేయాలన్నారు. మండలంలోని ఘాటి ముకుందపురంలో ప్రతి కార్యకలాపాలూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. ఆధార్ కార్డ్, పాస్పోర్ట్, ఇతర అధికారిక డాక్యుమెంట్లలో ఈ గ్రామానికి సంబంధించి పోస్టల్ కోడ్ డోలగోవిందపురంగా చూపిస్తుందన్నారు. ఈ గ్రామానికి ఒడిశా రాష్ట్రం గంజాం జిల్లా పాత్రపురం బ్లాక్ సున్నాకొల పోస్టు (761005) లింక్ అయ్యిందన్నారు. దీనివల్ల పాస్పోర్ట్‌లు, గుర్తింపు కార్డులు, ఇతర కీలక డాక్యుమెంట్లు ఆలస్యం అవుతున్నాయి. ఆ పోస్టల్ కోడ్‌ను ఘాటీ ముకుందపురంగా మార్చమని విన్నవించారు. అలాగే మఖరాంపురం ఆదివారం సంత, మండపల్లి, కుత్తుమ మీదుగా ఇసుకలపాలెం, కొండపోలేరు, కొనక, నువగడ పంచాయతీలకు ఆర్‌టిసి బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. పెద్దశ్రీరాంపురం రెవెన్యూ విలేజ్ ప్రోసెస్ త్వరగా పూర్తి చేయమని కోరారారు. వీటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో బొడ్డ హరిబాబు, మద్దిల ఆనంద్ పాల్గొన్నారు.

దులీప్ ట్రోఫీకి విజయ్ ఎంపిక

ప్రజాశక్తి- టెక్కలి



ఎంపికైన విజయ్

టెక్కలికి చెందిన యువస్టార్ క్రీడాకారుడు త్రిపురాన విజయ్ ప్రతిష్టాత్మక దులీప్ ట్రోఫీకి ఎంపికయ్యారు. 2023-24 సీజన్ ఫస్ట్‌క్లాస్ క్రికెట్ టోర్నమెంట్ రంజీట్రోఫీ మ్యాచ్‌లో 26 వికెట్లు సాధించి అత్యుత్తమ ప్రదర్శన కనబరిచారు. రాజస్థాన్‌లో నిర్వహించిన మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లు, రెండో విన్నింగ్స్‌లో ఐదు వికెట్లు తీసి ఆంధ్రా విజయంలో కీలకపాత్ర పోషించారు. విదర్భ మ్యాచ్‌లో 4 వికెట్లు పడగొట్టాడు. రంజీ మ్యాచ్‌లో కనబరిచిన ప్రతిభ ఆధారంగా దులీప్ ట్రోఫీకి ఎంపికయ్యారు. ఇప్పటికే సయ్యద్ ముస్తక్ ఆలీ ట్రోఫీలతో సహ పలు దేశవాళి ప్రతిష్టాత్మక పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. 25-26 సీజన్ దులీప్ ట్రోపీలు ఈ నెల 28 నుంచి ప్రారంభం కానున్నాయి. విజయ ఎంపికపై కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు ఆచ్చెన్నాయుడు, జిల్లా క్రికెట్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పుల్లెల శాస్త్రి, షేక్‌హసన్‌రాజు, మెంటర్ ఇలియాస్ అభినందించారు.

తల్లిపాలు శ్రేష్టం

ప్రజాశక్తి- కవిటి

శిశువుకి తల్లిపాలే మొదటి టీకా అని సర్పంచ్ పూడి లక్ష్మణరావు అన్నారు. తల్లిపాల వారోత్సవాన్ని పురస్కరించుకుని కవిటిలో మంగళవారం ఉదయం అవగాహనా ర్యాలీ నిర్వహించారు. బజారు వీధి నుంచి ప్రారంభమైంది. ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మణరావు మాట్లాడుతూ ఆరోగ్యకరమైన భవిష్యత్‌కి తల్లిపాలు పునాది అని అన్నారు. మాతృపాల ద్వారా శిశువుకు రోగనిరోధక శక్తి పెరిగి, అనేక అంటువ్యాధుల నుంచి రక్షణ లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఇఒ చంద్రశేఖర్, నూకరాజు, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నందిగాం : తల్లిపాలు బిడ్డకు శ్రేష్టమని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జలజాక్షి అన్నారు. మండలంలోని ఉయ్యాలపేటలో మంగళవారం తల్లిపాలు వారోత్సవాలు నిర్వహించారు. టిడిపి ఇన్‌ఛార్జి శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ రమాదేవి ఆధ్వర్యాన తల్లిపాలు ప్రాముఖ్య, అంగన్వాడీ సౌకర్యాల గురితంచి గర్భిణులకు, బాలింతలకు అవగాహన కల్పించారు. సేంద్రీయ ఆహార పదార్థాలను తయారు చేసి ఈ వేదిక మీద ప్రదర్శించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



కవిటి : ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్వాడీలు

పోలాకి : మండలంలోని రాజారాంపురంలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాలు వారోత్సవాలు నిర్వహించారు. ఈ మరకు గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ పి.శోభారాణి తల్లిపాలు ఆవశ్యకతను వివరించారు. ప్రతి తల్లీ బిడ్డకు తప్పనిసరిగా తల్లిపాలను అందించాలని కోరారు. పోలాకి పిహెచ్‌సి వైద్యులు నల్లి రవికుమార్ గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు లక్ష్మి, శ్రీదేవి పాల్గొన్నారు.

కంచిలి: తల్లిపాలలో బిడ్డ పెరుగుదలకు అవసరమయ్యే అన్ని పోషకాలు లభిస్తాయని, తల్లి పాలే బిడ్డకు శ్రేయస్కరమని వక్తలు పేర్కొన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా పోలేరు పంచాయతీలో వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఆర్.ధనలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు రాజేశ్వరి, గంగ, కృష్ణవేణి పాల్గొన్నారు.

టెక్కలి : పుట్టబోయే ప్రతి బిడ్డా తల్లిపాలు వినియోగం, వాటి శ్రేష్టతని గుర్తించి పుట్టేబిడ్డకు తల్లిపాలు పట్టించాలని ఐసిడిఎస్ పిఒ విద్య కోరారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా స్థానిక తెలుగు బ్రాహ్మణవీధిలోని ఆంగన్వాడీ సందర్శించారు. కార్యక్రమంలో సంధ్యారాణి, అరుణ, అనిత, లలితకళామణి పాల్గొన్నారు.

దళితుల భూములకు రక్షణ కల్పించాలి



భూములను పరిశీలిస్తున్న కెవిపిఎస్ నాయకులు

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

దళితుల భూములకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత రెవెన్యూ యంత్రాంగానిదేనని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగరావు సింహాచలం, సిఐటియు నాయకులు హనుమంతు ఈశ్వరరావు డిమాండ్ చేశారు. మండలంలో దళితుల సాగులో ఉన్న భూములను మంగళవారం పరిశీలించారు. సర్వే నంబరు 124లో 6-58 సెంట్లు 30 ఏళ్ల కితం 20 మంది దళితులకు ప్రభుత్వం డీ పట్టాలను మంజూరు చేసిందని అన్నారు. నాటి నుంచి నేటి వరకు దళితులు ఆ భూమిని వరకట్టి సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నట్లు వారు తెలిపారు, కానీ, రెవెన్యూ అధికారులు అడంగల్‌లో మాత్రం ప్రభుత్వ భూమిగానే చూపిస్తున్నట్లు వారు తెలిపారు. ఆ భూమిని ప్రభుత్వ కళాశాల నిర్మాణానికి కేటాయిస్తున్నట్లు సమాచారం తెలిసిందన్నారు. ఆ భూములపైన పెత్తందారులు ఆక్రమించుకోవడానికి చూస్తున్నారని పేర్కొన్నారు. రాజకీయ వేధింపులు ఆపాలని, లేనిపక్షంలో దళితులకు అండగా పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు కాల నరసింహులు, బండి మోహనరావు, దేవాది ఉమామహేశ్వరరావు, కుప్పిలి మురళి, కుప్పిలి రాంబాబు, నాగభూషణరావు, రాంబాబు, దేవాది, సుభద్రమ్మ, వరహాలమ్మ, ముత్యాలమ్మ పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

విద్యుత్ కోతలపై ఆగ్రహం

సంతబొమ్మాళి : ఎడాపెడా విద్యుత్ కోతలపై నౌపడ పంచాయతీ పాలవానిపేట గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం రాత్రి నౌపడ సబ్ స్టేషన్ వద్ద నిరసన తెలిపారు. గ్రామంలో లోవోల్టేజీ సమస్య, ఆక్వా కల్చర్కు, టౌన్ ఫీడరకు ఒకే లైన్‌లో విద్యుత్ సరఫరా అవడం వల్ల ఎక్కడ మరమ్మతులు జరిగినా పూర్తిగా గ్రామమంతా విద్యుత్ కోతలు విధిస్తున్నారని అన్నారు.

సమయపాలన తప్పనిసరి

లావేరు : రేషన్ దుకాణాలు సమయపాలన పాటించాలని రాష్ట్ర ఫుడ్ కార్పొరేసన్ సభ్యులు కాంతారావు అన్నారు లావేరులోని మూడు, తాళ్లవలస రేషన్ దుకాణాలను మంగళవారం ఆకస్మాత్తుగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టాక్‌లను పరిశీలించారు. అన్ని దుకాణాల్లో సమయపాలన పాటించి రేషన్ కార్డుదారులతో గౌరవంగా మాట్లాడాల న్నారు. రేషన్ దుకాణం వద్ద ధరల పట్టికను ఉంచాలన్నారు. అలాగే లావేరులో బిసి వసతిగృహాన్ని పరిశీలించారు. మెనూ సక్రమంగా అమలు అవుతుందా? భోజన బాగుందా, వార్డెన్ అందుబాటులో ఉన్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట సివిల్ సప్లై డిటిలు గిరిబాబు, అనిల్, అరుణ, రాపర్తి అప్పలరాజు ఉన్నారు.



బియ్యం నిల్వలను పరిశీలిస్తున్న కాంతారావు

ప్రశ్నించేతత్వం ఉండాలి

ప్రజాశక్తి- ఎచ్చెర్ల

నేటితరంలో ప్రశ్నించేతత్వం, చైతన్యం పూర్తిస్థాయిలో ఉండక పోవడంతో కళింగాంధ్ర వనరులు ఈ నేలకు చెందకుండాపోతున్నాయని వర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.ఆర్.రజని అన్నారు. కవులు, కళాకారులు ఆ దిశగా మరింతగా కృషి చేసి సమాజాన్ని జాగృత పరచాలన్నారు. బిఆర్ఎయులో సిక్కోలు బుక్ పబ్లిషర్ వ్యవస్థాపకులు దుప్పల రవికుమార్ సంకలనంలో వెలువడిన 'ముంజూరు' కళింగాంధ్ర కవితా సంకలన పుస్తకాన్ని మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతావనికే స్ఫూర్తి దాయకమైన కళింగసీమ చరిత్ర.. పరిశోధకులు, చరిత్ర అధ్యయన కారులచే విస్మరించబడటం విచార కరమన్నారు. కథా రచయిత అట్టాడ అప్పల నాయుడు మాట్లాడుతూ కళంగాంధ్ర పోరాట పటిమి... నేటికీ అనేక ఉద్యమాలు, రచనల్లో కనిపిస్తూనే ఉన్నాయన్నారు. ఎన్నో అపారమైన నదులు కలిగి ఉన్నా కళింగాంధ్రుడు కంట కన్నీరే పారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సీనియర్ పాత్రికేయులు, రచయిత నల్లి ధర్మారావు మాట్లాడుతూ చారితాత్మకంగా ఎంతో వైభవాన్ని, ఖ్యాతిని కలిగిన నేల కళింగసీమ అన్నారు. కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య పి.సుజాత, ప్రిన్సిపాళ్లు డాక్టర్లు ఎం.అనురాధ, సిహెచ్.రాజశేఖరరావు, కె.ఉదయ్ కిరణ్, ఇంజినీరింగ్ విద్యార్థి శిరీష పాల్గొన్నారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న విసి రజని



ఫిర్యాదు చేస్తున్న వైసిపి నాయకులు

ఎమ్మెల్యే శిరీషపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వైసిపి నియోజకవర్గ స్థాయి నాయకులు కోరారు. ఈ మేరకు పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే ఇటీవల కొన్ని మీడియా సమావేశాల్లో, బహిరంగ సమావేశ వేదికలపైన తమ నాయకుడు మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు వ్యక్తిత్వాన్ని కించపరిచే విధంగా మాట్లాడుతూ కులం పేరుతో దూషణ చేస్తూ సమాజంలో వివిధ తరగతుల మధ్య ఘర్షణలు కలిగించే విధంగా ప్రవర్తిస్తుంచారని అన్నారు. ఈ విధమైన మాటలు ఇదివరలో కూడా చాలా సందర్భాల్లో మాట్లాడారని పేర్కొన్నారు. అలాగే గత మూడు రోజుల నుంచి రోజూ మీడియా సమావేశాల్లో గౌతు శిరీష పదేపదే అప్పలరాజును ఉద్దేశించి పశువు, సైకో అని అతను బురదలో పుట్టాడని అతనిది బురదజాతి అని చాలా హీనంగా అహంకారపూరితమైన మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో వైసిపి జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షులు ఉప్పరపల్లి ఉదయ్ కుమార్, జిల్లా కార్యదర్శి దువ్వాడ మధుకేశ్వరరావు, వైసిపి మండల అధ్యక్షులు తిర్రి రాజారావు, ఉపాధ్యక్షుడు దున్న బాలరాజు పాల్గొన్నారు.



పింఛను అందజేస్తున్న నాయకులు

స్పౌజ్ పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి- పొందూరు

పొందూరు మండలంలోని రాపాకలో నూతనంగా మంజూరైన స్పౌజ్ వితంతు పింఛన్లను మంగళవారం కూటమి నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పింఛన్‌దారుడైన భర్త మృతి చెందడంతో ఆ పింఛన్‌ను భార్యకు బదిలీ చేశారు. పంచాయతీ పరిధిలోని 28 మందికి ఈ పింఛన్లను అందజేశారు. కార్యక్రమంలో తెలుగు యువత మండల అధ్యక్షుడు కండాపు శ్రీనివాసరావు, జనసేన జిల్లా కార్యదర్శి కొంచాడ చిన్నంనాయుడు, నీటి సంఘం ఉపాధ్యక్షులు కొంచాడ మనోహరరావు, కూటిమి నాయకులు కొంచాడ సన్యాసిరావు, కృష్ణ, చంటి, శివ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. అలాగే మండలంలోని గోకర్ణపల్లిలో స్పౌజ్ వితంతు పింఛన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యదర్శి సీపాన శ్రీరంగనాయకులు, ఎంపిపి ప్రతినిధి కిల్లి నాగేశ్వరరావు, రాము, చక్రదరరావు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

బాల్య వివాహాలు అనర్థం

బూర్జ : బాల్యవివాహాలు అనర్థమని సిఐ పి.సత్యనారాయణ అన్నారు. మండలంలోని కొల్లివలస కెజిబివిలో, తోటవాడ ప్రభుత్వ జెడ్‌పి హైస్కూల్‌లో చదువుతున్న విద్యార్థులకు శక్తియాప్, టోల్ ఫ్రీ నంబర్లపై మంగళవారం అవగాహన కల్పించారు. ప్రభుత్వం బాధితులు పోలీస్ రక్షణ ఎలా పొందాలో, ఫోక్సో యాక్టు, బాల్య వివాహాలు, అదృశ్యం, మానవ అక్రమ రవాణాపై వివరించారు. కార్యక్రమంలో ఎస్ఐ ప్రవల్లిక, ఎఎస్ఐ డి.రమణమూర్తి, పిసిజి మోహనరావు, ప్రిన్సిపాల్ గాయత్రి, ప్రధానోపాధ్యాయుడు బి.దీపక్‌కుమార్ పాల్గొన్నారు.

బిఎస్‌పికి చింతాడ రాజీనామా



శ్రీనివాస్

నందిగాం : 2024 సాధారణ ఎన్నికల్లో బిఎస్‌పి పార్టీ తరపున టెక్కలి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా చింతాడ శ్రీనివాస్ పోటీ చేశారు. ఈ మేరకు ఆ పార్టీ సభ్యత్వానికి, నియోజకవర్గ ఇన్‌ఛార్జీ పదవికు మంగళవారం రాజీనామా చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. రాజీనామాను పార్టీ అధ్యక్షులకు పంపినట్లు తెలిపారు.

పాఠశాలకు ఇంటర్నెట్

పలాస : ప్రభుత్వ పాఠశాలలకు ఇంటర్నెట్ సౌకర్యం కల్పిస్తున్నామని ఎంఇఒ సిహెచ్.శ్రీనివాసరావు అన్నారు. వలాస ఎంఆర్‌సి కార్యాలయంలో ఇంటర్నెట్‌కు సంబంధించిన రూటర్, సిమ్ ప్రతి పాఠశాలకూ అందించేందుకు చర్యలు చేపడతామన్నారు. ఇంటర్ నెట్ ద్వారా పాఠశాలకు సంబంధించిన యాడ్లు ఆన్‌లైన్ పనులు చేపట్టేందుకు ఈ సౌకర్యం కల్పిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో ఎంఐఎస్ కో-ఆర్డినేటర్ బాలరాజు, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

కెపి స్పందన సాయం

సంతబొమ్మాళి : సంతబొమ్మాళి మండలంలోని కెపి స్పందన ఫౌండేషన్ తలసేమియా వ్యాధితో బాధపడుతున్న కోటబొమ్మాళి మండలం జగన్నాథపురానికి చెందిన 16ఏళ్ల రంజిత్‌కు రూ.15 వేలు ఆర్థికసాయం అందించింది. రంజిత్‌కు బోన్ మారో ట్రాన్స్‌ప్లాంట్ అవసరమై విశాఖ మెడికవేర్‌లో చికిత్స పొందుతున్నాడు. చికిత్సకు రూ.20 లక్షలు అవసరమవగా, ప్రభుత్వ సహాయం సరిపోకపోవడంతో కుటుంబం దాతల సహాయాన్ని ఆశిస్తోంది. ఇరవై రోజుల్లో నాలుగు కేసులకు రూ.50 వేల సాయం అందించినట్లు సంస్థ పేర్కొంది.

ప్లాస్టిక్ రహిత నగరమే లక్ష్యం



సమీక్షిస్తున్న అధికారులు

శ్రీకాకుళం సిటీ: శ్రీకాకుళం నగరపాలక సంస్థ పరిధిలో సంపూర్ణ సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం అమలులో తీసుకుంటున్న చర్యల్లో భాగంగా మంగళవారం కమిషనర్ కార్యాలయంలో ప్లాస్టిక్ హోల్‌సేల్ వ్యాపారులతో కమిషనర్ ప్రసాదరావు, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ సుధీర్ సమావేశం నిర్వహించారు. ప్లాస్టిక్‌కి ప్రత్యామ్నాయంగా క్లాత్ బ్యాగ్స్, గన్ని బ్యాగ్స్, బయో ప్లాస్టిక్ బ్యాగ్స్‌ని విక్రయించాలని అన్నారు. కాదని సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ని విక్రయించిన ఎడల ప్లాస్టిక్ రైడ్స్‌ని పెద్ద ఎత్తున నిర్వహించి, ప్లాస్టిక్‌ని సీజ్ చేయడంతో పాటు భారీ మొత్తంలో జరిమానా విస్తామన్నారు. అక్టోబరు రెండు నుంచి సంపూర్ణ నిషేధం లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు వివరించారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

సంతబొమ్మాళి : మండలంలోని ఎం.మరువాడ ఎపియూపి పాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన నలుగురు ఉపాధ్యాయులకు సర్పంచ్ సూరాడ ధనలక్ష్మి దాసురాజు ఆధ్వర్యాన మంగళవారం ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు సోమేశ్వరరావు, లక్ష్మణరావు, రాజీవ్, శ్రీనివాసరావు ఇటీవల బదిలీ అయ్యారు. హెచ్‌ఎం విద్యాసాగర్ పాఠశాలలో వారి సేవలను గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎస్ఎంసి దాసురాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పరీక్షల్లో సంస్కరణలు

టెక్కలి: సర్వశిక్ష అభియాన్ పర్యవేక్షణలో ఏటా ప్రభుత్వం నిర్వహించే పరీక్షల్లో సంస్కరణలు చేపట్టింది. కూటమి ప్రభుత్వ హయాంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నిర్ణయాలు, ఆలోచనల మేరకు చేపట్ట నున్న పరీక్షల్లో సంస్కరణలు ఉపాధ్యాయులకు భారంగా మారనుంది. దీంతో కొత్తగా అమలు కానున్న పరీక్షల విధానంలో చేపట్టిన సంస్కరణలను సమీక్షించి సవరణలు చేయాలని, లేనిపక్షంలో ఈ విధానా న్ని బహిష్కరించాలని ప్యాప్టో ఆధ్వర్యాన ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వానికి ఆల్టిమేటమ్ జారీ చేశారు.

పిఎం, సిఎం చిత్రపటాలకు పాలాభిషేకం

బూర్జ : బూర్జలోని పిఎం మోడీ, సిఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు ఎస్‌సి కాలనీకి చెందిన మహిళలు మంగళవారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం ఉచితంగా భూములు ఇచ్చారని, దానికి అన్నదాత-సుఖీభవ డబ్బులు వేశారని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు వడ్డాది భోగిరాజు, సూరిబాబు, బొంబాయి, శ్రీను, బి.అప్పలరాజు పాల్గొన్నారు.

డొంకూరు విద్యార్థుల ఎంపిక

ఇచ్ఛాపురం: మండలంలోని డొంకూరు జిల్లా పరిషత్ విద్యార్థులు జిల్లాస్థాయిలో ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా హెచ్‌ఎం జి.హేమకుమారి మంగళవారం అభినందించారు. ఈ నెల 9 నుంచి 11 వరకు బాపట్ల జిల్లా చీరాలలో విఆర్‌ఎస్ కళాశాల మైదానంలో నిర్వహించిన స్థాయి పోటీల్లో పాల్గొన్నారు.



ఒప్పందం కుదుర్చుకుంటున్న ప్రిన్సిపాల్ శ్రీరాములు

బయోటెక్నాలజీ కోర్సుతో ఉపాధి అవకాశాలు

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

యువతకు ప్రస్తుతం బయోటెక్నాలజీ కోర్సుతో మంచి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీరాములు అన్నారు. అధ్యాపకులతో మంగళవారం పలు ఆస్పత్రులతో ఒప్పందాలు కుదుర్చుకున్నారు. కోర్సు బలోపేతంలో భాగంగా జిల్లాకు చెందిన ప్రైవేట్ ఆస్పత్రులతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు చెప్పారు. 2025-26కు గాను ఎంఎస్‌సి మెడికల్ బయోటెక్నాలజీలో ప్రవేశాలకు ఆసక్తి గల యువత దరఖాస్తులు చేసుకోవాలని చెప్పారు. ఈ కోర్సుకు జువాలజీ, మైక్రోబయాలజీ, బయోటెక్నాలజీ, బయోకెమిస్ట్రీ, ఏదైనా ఇతర లైఫ్ సైన్సెస్ సంబంధిత సబ్జెక్టుల్లో డిగ్రీ పూర్తి చేసి, ఎపిపిజి సెట్-2025లో అర్హత సాధించిన వారు అర్హులుగా చెప్పారు. అర్హత సాధించని వారు స్పాట్ అడ్మిషన్‌లకు దరఖాస్తులు చేసుకోవాలని చెప్పారు. వైద్యరంగంలో నేటి కాలంలో ప్రబలుతున్న కొత్త కొత్త వ్యాధులను నిర్ధారించడంలో, వాటికి ఔషధాల తయారీలో బయోటెక్నాలజీ కీలక పాత్ర వహిస్తుందని వివరించారు. బయోటెక్నాలజీ విభాగాధిపతి డాక్టర్ మధమంచి ప్రదీప్ మాట్లాడుతూ ఈ కోర్సు ద్వారా వైద్యరంగంలో వ్యాధుల నిర్ధారణలో, క్లినికల్ రీసెర్చ్ విభాగంలో, బయోమెడికల్ ఇంజినీరింగ్, ఫార్మా, మ్కెక్రో బయాలజీ, బయోకెమిస్ట్రీ విభాగాల్లో వివిధ స్థాయిల్లో ఉపాధి అవకాశాలు మెరుగ్గా ఉంటాయని అన్నారు. నైపుణ్యాలను మెరుగుపరుచుకొని వైద్యరంగంలో ఎంట్రప్రీన్యూర్లులుగా ఎదిగే అవకాశాలు మెండుగా ఉంటాయని వివరించారు. అధ్యాపకులు డాక్టర్ ఆర్.హరిత, పి.సుధారాణి పాల్గొన్నారు.



పరిశీలిస్తున్న హరిబాబు

జిజిహెచ్, వన్‌స్టాప్ సెంటర్ల తనిఖీ

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల సూచనలతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి హరిబాబు మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి (జిజిహెచ్)ను సందర్శించి మానసిక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న రోగుల పరిస్థితిని సమీక్షించారు. చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య స్థితి, అందుతున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. ఆస్పత్రిలోని పరిసరాలను పరిశీలించి వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. పౌష్టికాహార సరఫరా, పరిశ్రుభత వంటి అంశాలపై ప్రత్యేకంగా పరిశీలన చేశారు. సైకియాట్రిస్ట్ డి.వి.పద్మతో కలిసి రోగుల చికిత్సా విధానాలపై సమీక్షించారు. కార్యక్రమంలో న్యాయవాది జి.ఇందిరాప్రసాద్, డిప్యూటీ సూపరిండెంట్ డాక్టర్ అచ్యుతరావు, పాల్గొన్నారు.

సంతబొమ్మాళి పంచాయతీకి అరుదైన గౌరవం

ప్రజాశక్తి- సంతబొమ్మాళి

సంతబొమ్మాళి గ్రామ పంచాయతీ 'మోడల్ సుప్రీమ్ ఎల్‌టిఎస్'గా గుర్తింపు పొందింది. గత రెండు నెలలుగా నిర్వర్తించిన పారిశుధ్య కార్యక్రమాల ఫలితంగా ఈ ఘనత లభించింది. పంచాయతీ కార్యదర్శి డి.శ్రీనివాసరావు, సర్పంచ్ కె.లక్ష్మి సమర్థవంతంగా అమలు చేశారు. చెత్త తొలగింపు, డ్రైన్లు శుభ్రపరిచే పనులతో పాటు ఇంటింటికీ తడి-పొడి చెత్త విభజన, ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించడంలో గుర్తింపు లభించింది. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి భారతి సౌజన్య, డిపిఆర్‌సి కో-ఆర్డినేటర్ నిశ్చల ఆధ్వర్యంలో శుభ్రత, అవగాహన కార్యక్రమాలు విస్తతంగా నిర్వహించారు. ఈ మేరకు మంగళవారం సంతబొమ్మాళి సందర్శించిన అధికారం బృందం సుప్రీమ్ ఎల్‌టిసి హ్యాండ్స్-ఆన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలో పర్యావరణ పరిరక్షణలో మోడల్‌గా మారింది. కార్యక్రమంలో జెడ్‌పి సిఇఒ శ్రీధర్‌రాజా, డిపిఒ భారతి సౌజన్య, జిల్లా అధికారులు, ఎంపిడిఒ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న అధికారులు



మాట్లాడుతున్న తిరుపతిరావు

ఘనంగా గణిత దినోత్సవం

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

టెక్కలి సమీకృత వసతిగృహంలో గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని మధు తిరుపతిరావు 168వ గణితావధాన కార్యక్రమం నిర్వహించారు. గణితంలో ప్రతిభావంతులైన పది మంది విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వసతిగృహ సంరక్షకులు జి.విజయలక్ష్మి, జన జాగృతి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు తెప్పల కృష్ణమూర్తి, కుమార్‌నాయక్, రవికుమార్, తెలుగు భాషా భూషణం అవార్డు గ్రహీత మూల తాతయ్య పాల్గొన్నారు.



నిందితులను విలేకరుల ముందు హాజరుపరిచిన సిఐ మంగరాజు

ముగ్గురు అరెస్టు

ప్రజాశక్తి- సోంపేట

సోంపేట సర్కిల్ పరిధిలోని ఎటిఎంల వద్ద ఖాతాదారులను మోసం చేసి, వారి ఖాతాల నుంచి నగదు దోచుకుంటున్న ముగ్గురు నిందితులను సోంపేట, కంచిలి పోలీసులు మంగళవారం సోంపేటలో పట్టుకుని, అరెస్టు చేశారు. ఈ మేరకు స్థానికస్టేషన్లో నిందితులను పలాస డిఎస్‌పి వెంకట అప్పారావు, సిఐ మంగరాజులు విలేకరులతో మాట్లాడారు. ఒడిశాకు చెందిన దకాటి హడియా, సింహాచలం సాహు, బురిడి అశోక్ పాత్రోలు ద్విచక్ర వాహనంపై మంగళవారం సోంపేట బస్టాండ్ వైపు వస్తున్నారని అన్నారు. ఎస్ఐలు లవరాజు, పారినాయుడు, సిబ్బంది వాహనాల తనిఖీ చేస్తుండగా చూసి వెనక్కి తిరిగి పారిపోయారని తెలిపారు. అనుమానంతో వెంటనే వారిని వెంబడించి పట్టుకుని విచారించామన్నారు. పలు ఎటిఎంల వద్ద ఖాతాదారుల నుంచి కార్డులు మార్పిడి చేసి దొంగతనాలకు పాల్పడినట్లు నిందితులు తెలియజేశారు. వారిని తనిఖీ చేయగా వారి వద్ద నుంచి రూ.5,60 వేలు నగదు, పలు బ్యాంకులకు చెందిన ఎటిఎం కార్డులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సంఘటనపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

386 లీటర్ల డీజిల్ చోరీ

ప్రజాశక్తి- కవిటి

మండలంలోని కొజ్జిరియా వద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జి కింద నిలిపి ఉంచిన భారత్ గ్యాస్ లారీ నుంచి రాత్రికే రాత్రి సుమారు 386 లీటర్ల డీజిల్ చోరీకి గురైందని లారీ యజమాని వెంకటరావు ఫిర్యాదు చేశారు. వెంకటరావు అందించిన సమాచారం మేరకు భారత్ గ్యాస్ కంపెనీకి చెందిన లారీ డ్రైవర్ శాంతారావు అదే గ్రామానికి చెందినవాడు కావడంతో లారీని తరచూ అదే ప్రాంతంలో పార్కింగ్ చేస్తున్నట్టు తెలిపారు. ఆ విధంగానే సోమవారం రాత్రి కూడా లారీని ఫ్లై ఓవర్ కింద డ్రైవర్ నిలిపారు. ఉదయం వెళ్లి లారీ పరిశీలించిన సమయంలో డీజిల్ ట్యాంకు ఖాళీగా ఉండడం డ్రైవర్ గమనించాడు. వెంటనే అప్రమత్తమైన లారీడ్రైవర్ ఈ విషయాన్ని తన యజమానికి తెలియజేశాడు. దీంతో లారీ యజమాని వెంకటరావు కవిటి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరంతరం విశాఖ, పైడిభీమవరం నుంచి గ్యాస్ సిలిండర్లు తీసుకురావాల్సి ఉండడంతో ఎప్పుడూ తాను లారీ ట్యాంకు నిండుగా ఆయిల్ వేయిస్తానని తెలిపారు. ఈ విషయం తెలుసుని ప్రణాళికా బద్ధంగా చోరీ చేసినట్టు ఆయన అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దీంతో సుమారుగా రూ.38 వేలు విలువైన డీజిల్ చోరీకి గురైనట్లు తెలిపారు. ఈ సంఘటన గ్యాస్ కంపెనీకి ఆర్థికంగా భారంగా మారనుందని వాపోయారు.



ఆయిల్ చోరీ అయిన లారీ



పోస్టర్‌ను అందజేస్తున్న టిడిపి నాయకులు

సూపర్ సిక్స్ పథకాల అమలు

ప్రజాశక్తి- లావేరు

కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కుతుందని ఎచ్చెర్ల ఎఎంసి మాజీ ఛైర్మన్ యినపకుర్తి తోటయ్యదొర అన్నారు. మండలంలోని లావేరు పంచాయతీ కేశవరాయపురంలో సుపరిపాలన తొలగి అడుగు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి మాజీ సభ్యులు నిడిగంటల త్రినాథ్, మాజీ సర్పంచ్ మాకన శంకరరావు, టిడిపి నాయకులు లంకలపల్లి శ్రీనివాసరావు, ఆనంద్, సురేష్, యినకుర్తి సన్యాసప్పుడు, అల్లాడ రమణ, అనిల్ పాల్గొన్నారు.

మోహనరావు మృతి



మోహనరావు (ఫైల్)

కోటబొమ్మాళి: పారిశ్రామికవేత్త, రైస్ మిల్లర్స్ జిల్లా శాశ్వత గౌరవ ఉపాధ్యక్షులు స్థానిక కొత్తపేటకు చెందిన డోకి మోహనరావు (85) మంగళవారం తెల్లవారుజామున మృతి చెందారు. మోహనరావు రాజకీయవేత్తగా, మండల ఉపాధ్యక్షునిగా, హరిచంద్రపురం సర్పంచ్‌గా పనిచేశారు. ఈయనకు కుమారుడు రమణమూర్తి, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. హరిచంద్రపురంలో ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు మోహనరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు, టిడిపి మండల అధ్యక్షులు బోయిన రమేష్, పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు కింజరాపు హరి వరప్రసాద్‌లు మోహనరావు అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

బదిలీ ఉద్యోగులకు సన్మానం

ప్రజాశక్తి- పొందూరు

పొందూరు మండలం తండ్యాం సచివాలయంలో పనిచేసి ఇటీవల బదిలీపై ఇతర ప్రాంతాలకు వెళ్లిన ఉద్యోగులను సర్పంచ్ ప్రతినిధి కిల్లాన భాస్కరరావు ఆధ్వర్యాన ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బదిలీ అయిన సింహాద్రి అనిల్‌కుమార్, జి.నాగభూషన్, కె.పవన్, పి.సుశీల, వి.సుమలత, ఏ.మనీషాలను దుశ్శాలువ, జ్ఞాపికలతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంపిటిసి ప్రతినిధి వి.మోహనరావు, ఎస్.సూర్యనారాయణ, ఎస్.నర్సింగరావు, జె.శ్రీనివాసరావు, ఎల్.ఆనంద్, జి.కృష్ణ, రమణ పాల్గొన్నారు.



సన్మానిస్తున్న గ్రామస్తులు



వినతిపత్రం అందిస్తున్న యువకులు

శిథిల భవనాలు తొలగించాలని వినతి

ప్రజాశక్తి- కవిటి

మండలంలోని నెలవంక ఎంపియుపి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శిథిలావస్థలో ఉన్న తుపాను రక్షిత భవనం, తాగునీటి ట్యాంకుతో విద్యార్థులకు ప్రాణహాని పొంచి ఉందని, విద్యార్థుల రక్షణను దృష్టిలో ఉంచుకుని ఆవరణలో ఉన్న ఆ శిథిల భవనాలు తక్షణమే తొలగించాలని గ్రామస్తులు కోరారు. ఈ మేరకు ప్రభుత్వ విప్ బెందాళం అశోక్‌ను మంగళవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ నిత్యం అదే ప్రాంతంలో విద్యార్థులు తిరుగుతూ, విరామ సమయంలో ఆటలు ఆడుతుంటారని తెలిపారు. ఇటీవల ఆ భవనాలు నుంచి పెద్దపెద్ద ముక్కలు రాలి కిందపడ్డాయని అన్నారు. కార్యక్రమంలో నెలవంక యువత, గ్రామస్తులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

బూర్జ : అర్హులందరికీ కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందజేస్తుందని టిడిపి మండల అధ్యక్షులు వావిలపల్లి సీతారాం బాబునాయుడు అన్నారు. బూర్జలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. తాజాగా మండలంలో అర్హులైన 121 మంది లబ్ధిదారులకు వృద్ధాప్య పింఛన్లను మంజూరు చేశామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వాన్నిదేనిని అన్నారు.

రవికుమార్‌కు అవార్డు

ఆమదాలవలస: పురపాలక సంఘంలోని ఒకటోవార్డు పరిధిలోని తిమ్మాపురానికి చెందిన బొడ్డేపల్లి రవికుమార్‌కు నేషనల్ ఎంటర్ ప్రీమియర్ అవార్డు లభించింది. ఈ అవార్డును ఫౌండేషన్ ఏడో వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం విశాఖపట్నం పబ్లిక్ లైబ్రరీ హాల్ వేదికలో అవార్డు అందజేశారు. ముఖ్యఅతిథిగా ఢిల్లీ నుంచి నెల్లి గురుదేవ్ దత్, అమెరికా నుంచి సిఇఒ శివశంకర్ విశిష్ట అతిథులుగా కొమ్మన తాతారావు తదితరులు హాజరయ్యారు. దేశం నలుమూలల నుంచి జాతీయ అంతర్జాతీయ స్థాయి అతిథులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. రవికుమార్ అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొని ముఖ్యంగా రక్తదాన కార్యక్రమాల్లో విశేషంగా చొరవ చూపినందుకు ఈ అవార్డును అందుకున్నారు.



అవార్డు అందుకుంటున్న రవికుమార్

ప్రభుత్వ బడి ముద్దు

ప్రజాశక్తి- కవిటి

మండలంలోని దూగానపుట్టుగ గ్రామస్తులు ప్రైవేట్ పాఠశాలలు వద్దు.. ప్రభుత్వ బడులే ముద్దు అంటూ తీర్మానించుకున్నారు. వివరాల్లోకి వెళ్తే గ్రామంలోని యుపి పాఠశాల నూతన విద్యా విధానంలో భాగంగా మోడల్ ప్రైమరీ పాఠశాలగా మారింది. దీంతో నిండుగా ఉండే పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 13కి చేరింది. ముగ్గురు ఉండే ఉపాధ్యాయులు ఒక్కరుగా మారారు. దీంతో కళకళలాడే తమ పాఠశాల విడిపోవడం ఆ గ్రామస్తులు జీర్ణించుకోలేకపోయారు. పాఠశాల ఏకోపాధ్యాయుడు రాజేష్ కూడా గ్రామంలో పెద్దలు, యువతతో మాట్లాడి ఇదే పరిస్థితి ఉంటే పాఠశాల మనుగడే కష్టంగా మారుతుందని తెలిపారు. దీంతో అందరూ ఏకమై ఇంటింటికీ తిరిగారు. గ్రామంలో పాఠశాల ఆవశ్యకత వివరించడమే కాకుండా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే బాధ్యత తమదని హామీ ఇచ్చారు. దీంతో గ్రామస్తులు సమావేశమై గ్రామం నుంచి ఎవరి పిల్లలను ప్రైవేట్ పాఠశాలల్లో చేర్చకూడదని తీర్మానించుకున్నారు. అనుకున్నదే తడవుగా ప్రైవేట్ పాఠశాలల్లో ఉన్న తమ



విద్యార్థులతో ఎంఇఒ, సర్పంచ్

పిల్లలను గ్రామంలో ఉన్న బడిలో చేర్పించారు. దీనికి మండల విద్యాశాఖ అధికారి పూర్తి సహాయ సహకారాలు అందించారు. దీంతో మళ్లీ ఆ పాఠశాల విద్యార్థుల సంఖ్య 13 నుంచి 55కు చేరింది. విద్యార్థుల సందడితో ఆ ప్రాంగణం కళకళలాడింది. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో మండల విద్యాశాఖ అధికారి ధనుంజయ మజ్జి, స్థానిక సర్పంచ్ దూగాన భద్రాచలం, ఉపాధ్యాయుడు రాజేష్, గ్రామ యువత డి రాజేశ్వరరావు, డి.హేమారావు, డి.దివాకరరావు, డి.సిసింద్రీ, భాస్కరరావు సమావేశమయ్యారు. తమపై నమ్మకంతో పాఠశాలలో విద్యార్థులను చేర్పించిన గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు.

మౌలిక సదుపాయాలు కల్పించాలి



సమస్యలను వివరిస్తున్న గ్రామస్తులు

ప్రజాశక్తి- ఆమదాలవలస

మౌలిక సదుపాయాలు కల్పించి తమను ఆదుకోవాలని పురపాలక సంఘం పరిధిలోని ఒకటవ వార్డు తిమ్మాపురం ఎస్‌సి కాలనీకి చెందిన మాజీ కౌన్సిలర్ పెంకి వేణుగోపాలరావు, సిరిపురపు తౌడు అధికారులను కోరారు. మున్సిపల్ ఎఇ జాన్సన్ మంగళవారం ఎస్‌సి కాలనీలోని సమస్యలను పరిశీలించడానికి వెళ్లడంతో అక్కడి వాసులు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. కాలనీలో పదేళ్లు మౌలిక సదుపాయాలు కరువై ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్క తాగునీటి కుళాయిపై 60 కుటుంబాలు ఆధారపడి చాలీచాలని నీటితో అవస్థలు పడుతున్నామని అన్నారు. కాలువల్లో అపారిశుధ్యం తాండవించి రోగాల బారిన పడుతున్నామని అన్నారు. కార్యక్రమంలో పెంకి రామారావు, సిరిపురపు సంతోష్‌కుమార్, మురపాక కిరణ్, సవలాపురపు భాస్కరరావు, పెంకి వెంకటరావు, మురపాక రవి పాల్గొన్నారు.

వాట్సాప్ గవర్నెన్స్‌పై ప్రచారం

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

నగరంలోని మండల వీధి సచివాలయం పరిధిలోని 23వ వార్డులో ఇన్‌ఛార్జులు, సచివాలయ సిబ్బంది వాట్సాప్ గవర్నెన్స్‌పై మంగళవారం అవగాహన కల్పించారు. ర్యాలీ నిర్వహించి సేవలపై చైతన్యం కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు తమకు అవసరమైన ప్రభుత్వ సేవల కోసం ఇకపై కార్యాలయాల చుట్టూ తిరగకుండానే, మొబైల్ ఫోన్‌లో ఉన్న వాట్సాఫ్ యాప్ ద్వారా అవసరమైన సేవల కోసం దరఖాస్తు చేసుకునే అవ కాశం సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సత్వరం ఈ సేవలు పొందే అవకాశం ఉందని చెప్పారు. కార్యక్రమంలో వార్డు ఇన్‌ఛార్జులు కోరాడ హరగోపాల్, పాలిశెట్టి మల్లిబాబు, బాలాజీ, దేవ్ పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: మన మిత్ర యాప్ వల్ల ప్రభుత్వం అందించే సేవలు నేరుగా పొందవచ్చునని టిడిపి నాయకులు



శ్రీకాకుళం సిటీ : ర్యాలీ నిర్వహిస్తున్న సచివాలయ సిబ్బంది

ఆర్.జానకిరామ్ అన్నారు. బెల్లుపడ 12, 13 వార్డుల్లో లాలాపేట సచివాలయ పరిధిలోని చినదేవరవీధిలో మాజీ కౌన్సిలర్ నాగరాజు పాత్రో వాట్సాప్ గవర్నమెంట్‌పైన ప్రజలకు అవగాహన కలిగించారు. ఈ నెల 15 నుంచి 700 సేవలు అమల్లోకి వస్తున్నాయని అన్నారు. అనంతరం సచివాలయ సిబ్బందితో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్‌పిలు నాగమణి, భారతి నాగలక్ష్మి, వార్డు సచివాలయ విద్యా కార్యదర్శి విల్సన్, జయలక్ష్మి, ధనలక్ష్మి, ఎ.కేదారజేశ్వరి, కె.అప్పలరాయుడు పాల్గొన్నారు.



శ్రీకాకుళం సిటీ : టీ తాగుతూ చర్చిస్తున్న సూర్యనారాయణ

బకాయిలు చెల్లించాలి

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు రూ.31 వేల కోట్లను వెంటనే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.ఆర్ సూర్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగరంలోని జిల్లా ట్రెజరీ కార్యాలయం వద్ద 'రండి టీ తాగుతూ చర్చించుకుందాం' అనే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఆర్‌సి, ఐఆర్, డిఎ, సరండర్ లీవ్స్ బకాయిలు, సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాజీ లేని పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్షులు శిమ్మ సోమేశ్వరరావు, జిల్లా కార్యదర్శి మాసపు సంతోష్ కుమార్, పట్టణాధ్యక్షులు పి.నాగేశ్వరరావు, కార్యదర్శి సూర్యచంద్ర తదితరులు పాల్గొన్నారు.

టెక్కలి రూరల్ : ప్రభుత్వం నుంచి ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు చెల్లించాలని పశుసంవర్ధకశాఖ టెక్కలి తాలూకా అధ్యక్షులు బి.సూర్యనారాయణ కోరారు. రాష్ట్ర అధ్యక్షులు ఆదేశాల మేరకు టీ తాగుతూ చర్చించుకుందాం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డిఎలు, సరెండర్ లీవులు మంజూరు మంజూరు చేయాలని అన్నారు. అలాగే ప్రభుత్వం దిగువ స్థాయి సిబ్బందికి మార్కెట్ రేటు ప్రకారం ఇళ్ల స్థలాలు కేటాయించాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి ఎన్.రమణ, ఉపాధ్యక్షులు జి.ఉమసుందరి, తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న సిఐ మంగరాజు

మహిళా చట్టాలపై అవగాహన

సోంపేట : పట్టణంలోని కొంచాడ రాజేశ్వరరావు జూనియర్ కళాశాలలో మంగళవారం విద్యార్థులకు మహిళ భద్రత, చట్టాలపై సిఐ మంగరాజ అవగాహన కల్పించారు. బాలికలపై, మహిళలపై దాడులు లైంగిక వేధింపులు పెరుగుతున్నాయని, ఇటువంటి వాటి నుంచి రక్షణ పొందేందుకు ఎన్నో చట్టాలు అమలు ఉన్నాయని అన్నారు. అనంతరం నారిశక్తి తెలియజేశారు. కార్యక్రమంలో ఎస్‌ఐ లవరాజు, అధ్యాపకులు పాల్గొన్నారు.



నిరసన తెలియజేస్తున్న యువకులు

యువకుల నిరసన

ఆమదాలవలస : అనర్హులకు మంజూరు చేసిన ప్రభుత్వ భూములపై ప్రజా ఉద్యమానికి సిద్ధమని చిట్టివలస గ్రామస్తులు తెలిపారు. మంగళవారం చిట్టివలస గ్రామ పరిధిలోని సైలాడ రెవెన్యూ సర్వే నంబరు 183లోని కొండ ప్రాంతంలో రెవెన్యూ అధికారులు అనర్హులకు పంపిణీ చేసిన డీ పట్టాను వెంటనే రద్దు చేయాలని కోరుతూ నిరసన చేపట్టారు .కార్యక్రమంలో చిట్టివలస గ్రామ యువత గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సేంద్రీయ వ్యవసాయంతో అధిక దిగుబడి

ప్రజాశక్తి- పలాస

సేంద్రీయ వ్యవసాయ సాగు ద్వారానే అధిక దిగుబడి సాధించవచ్చని పలాస వ్యవసాయశాఖ ఎడిఎ ఎం.రామారావు అన్నారు. మండలంలోని పెదంచల, చినంచల గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. మందుగా వంట పొలాలను రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయ అధికారులు సూచనలు పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. రసాయనిక ఎరువులు తగ్గించి సేంద్రియ ఎరువులకు అధిక ప్రాధన్యత ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ ఎఒ పోలారావు, వ్యవసాయశాఖ అగ్రికల్చర్ అసిస్టెంట్లు, రైతులు పాల్గొన్నారు.

ఎరువుల వాడకంలో మెలకువలు తప్పనిసరి

ఇచ్ఛాపురం: ఎరువుల వాడకంలో రైతులు మెలకువలు



ఇచ్ఛాపురం : మాట్లాడుతున్న ఎఒ విజయ్‌కుమార్

తప్పనిసరిగా పాటించాలని ఎఒ అజయ్‌కుమార్ అన్నారు. మండలంలోని ఈదుపురంలో వరి నాట్లు, ఎరువుల వినియోగంపై మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా 2-3 మొక్కలకే పరిమితం కావాలని సూచించారు. ఎరువులు రసాయన పద్ధతిలో సరైన మోతాదులో వేసుకోవాలన్నారు. మట్టిలో పోషక లోపం ఉన్నప్పుడు జింక్ సల్ఫేట్ వాడాలని తెలిపారు. విత్తనాలను నాటే ముందు శుద్ధి చేయాలన్నారు.

డ్రమ్ సీడర్ పద్ధతులపై అవగాహన

ఎచ్చెర్ల: మండలంలోని కొత్తపేటలో వరి డ్రమ్ సీడర్ పద్ధతిలో నవధాన్య విత్తనాలను కలిపి వేయించాలని రీజనల్ ప్రకృతి వ్యవసాయ అధికారులు ప్రకాష్, హేమసుందర్ అన్నారు. ఇందులో భాగంగా ప్రకృతి వ్యవసాయంలో పంటల్లో వినూత్న పద్ధతులు ఆచరించడం ద్వారా మెరుగైన ఫలితాలను పొందవచ్చునని అన్నారు. రైతులకు క్షేత్రస్థాయిలో ప్రకృతి వ్యవసాయంలో అదనపు ఆదాయం రావడానికి అవసరమైన పలు పంటల సాగు, మోడల్స్ పద్ధతుల్లో నిత్యం ఆదాయం వచ్చే వ్యవసాయ పద్ధతులను తెలియజేశారు. డిపిఎం పూజారి సత్యనారాయణ మాట్లాడుతూ ఖరీఫ్‌లో రైతులతో ప్రకృతి వ్యవసాయాన్ని మరింత ఎక్కువ విస్తీర్ణంలో విస్తరింపచేసేలా తగు ప్రణాళికలతో పనిచేయాలని తెలిపారు.